నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం, 13 జూన్ 2025

8 పేజీలు





# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ..



రాష్ట్ర విప్, బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను ఉండాలన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆ దిశగా విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో కూడినమంచివిద్యను అందించేందుకు పాలన కొనసాగుతుందని రాష్ట్ర విప్, బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం నుండి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించిన సందర్భంగా గురువారం 25వ వార్డు, యాగర్లపల్లి స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించే బృహత్తరకార్యక్రమంలో భాగంగా బొలిశెట్టి శ్రీనివాస్ సన్నబియ్యం బ్యాగ్స్‌ను విద్యాశాఖధికారినికి,పాఠశాల ప్రధానోపాధ్యా యులకు అందజేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి రాక్షస పాలనతో ప్రజలకు వెన్ను పోటు పొడిచిన వైయస్సార్ నేతలు నేడు వారు చేసిన అరాచకాలకు రెడ్ బుక్ రాజ్యాంగంతో పని లేకుండా శిక్షలు అనుభవిస్తున్నారని అన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర చేస్తున్నారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఎంఈఓ జ్యోతి, వర్తంపల్లి కాశి, సోమరాజు, స్వామి, పాలూరి వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించిన ఎంపీ పుట్టా మహేష్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి అర్జీల రూపంలో వచ్చే సమస్యల పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యతగా నిర్దేశించుకుని, అందుకు తగిన విధంగా ప్రణాళికతో పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీకి అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు వినతుల రూపంలో తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను 70 శాతం పైగా పరిష్కరిస్తున్నామని, మిగిలిన సమస్యలు భూ వివాదాలకు సంబంధించిన అంశాలు కావడంతో జాప్యం జరుగుతుందని తెలిపారు.

పార్లమెంట్ సమావేశాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల కోసం ఢిల్లీ వెళ్లిన సందర్భాల్లో తన కార్యాలయంలో నేరుగా వినతులు తీసుకునేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు.

ఎంపీగా చట్ట సభలో అడుగు పెట్టిన ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న నాలుగేళ్లలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రమిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. అనంతరం పార్లమెంటు పరిధిలోని పామాయిల్ రైతులు ఎంపీ మహేష్ కుమార్ ను కలిసి తమ సమస్యల వివరించారు.

పామాయిల్ రైతులకు సంబంధించి గిట్టుబాటు ధర కల్పించే అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఎంపీ భరోసా ఇచ్చారు.

# విమాన ప్రమాదంపై రాష్ట్ర మంత్రి పార్థసారథి దిగ్భ్రాంతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈసంఘటనలో 242 మంది మృతి చెందడంతనలో మాటలకం దని విషాదాన్ని నింపిందన్నారు. విమాన ప్రమాదంలోమరణించిన వారి కుటుంబాలకు మంత్రి కొలుసు పార్థసారథి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా 35మందికి పైగా మెడికల్ విద్యార్థులు అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం మరింత బాధాకరమన్నారు. విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ రూపానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. ఈ విషాదాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని బాధిత కుటుంబాలకు ఆ దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నానని మంత్రి చెప్పారు.

# ముదినేపల్లి తహసిల్దార్‌గా లతీఫ్ భాషా



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి తాహసిల్దారుగా ఎస్.కె లతీఫ్ భాషా రెవెన్యూ కార్యాలయంలోఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మచిలీపట్నం ఆర్డీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేసిన లతీఫ్ భాషా బదిలీపై తాహసిల్దార్ బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తాహసిల్దారును అభినందించారు.

# వైయస్ పాలెంలో అక్షరాభ్యాసం



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని వైయస్ పాలెం గ్రామపంచాయతీ తెలగంశెట్టి వారి మెరక ప్రాథమిక పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరా నికి పాఠశాలలు ప్రారంభోత్సవం రోజు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమా ంబ,బాబులు ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనానికి అవసరమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ నాగ ముత్యమాంబ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంధి జగపతి,తెలంశెట్టి శ్రీదేవి వాసు, అంగన్వాడీ టీచర్లు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం శుభపరిణామమని పలువురు వ్యాఖ్యానించారు.

# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా నంబూరి భారతి





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** పొలసానిపల్లి,బాలయోగి గురుకులం (బాలికల) పాఠశాల ప్రిన్సిపాల్‌గా నంబూరి భారతి ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. జంగారెడ్డిగూడెం ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న నంబూరి భారతి సాధారణ బదిలీలో భాగంగా పొలసానిపల్లి వచ్చారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన వివి రమణ నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, పొలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేనలనువారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలను అందజేస్తామని హామీ ఇచ్చారు.

# కేజీహెచ్ స్కూల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభం



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని కస్తూరిబా హై స్కూల్‌లో గురువారం పాఠశాల ప్రారంభం రోజునే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రధానోపాధ్యాయులు నల్లంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారంకొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో క్రీడలకు మరింత ప్రోత్సాహం

**రూ.2.75,కోట్లతో ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణానికి శంకు స్థాపన ..మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు పట్టణంలో ఎంతో కాలంగా పెండింగులో ఉన్న ఇండోర్ స్టేడియం కు మోక్షం వచ్చింది గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేసిందని క్రీడల అభివృద్ధి కి వందల కోట్లు కేటాయించదన్నారు, నూజివీడు పట్టణం గతంలో క్రీడలకు ప్రసిద్ధి గాంచిన నగరం అని గుర్తుచేశారు. విద్యార్థులు చదువులతో పాటు ఏదో ఒక క్రీడలో నైపుణ్యం చెందడం ద్వారా దేహదారుఢ్యం, చురుకు ధనం తో చదువులో రాణిస్తారని అన్నారు,తద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు,క్రీడలో రాణించిన వారికి దేశ విదేశాల్లో మంచి పేరు ప్రఖ్యాతులు తో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా ఉంటుందని అన్నారు,నూజివీడు పట్టణం నుండి జాతీయ క్రీడాకారులు తయారవ్వాలని కోరారు క్రీడల్లో నూజివీడు నగరానికి పూర్వ వైభవం తీసుకుని రావాలని దానికి నాయకులు అందరూ కలిసి విద్యార్థులను ప్రోత్సహించాలని మంత్రి కోరారు,నూజివీడు నుండి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు తయారు కావాలని దానికి కావలసిన సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందిస్తానన్నారు,

ఈ స్టేడియం కు కూటమి నాయకుల అభిప్రాయం మేరకు మాజీ మంత్రి పాలడుగు వెంకట్రావు పేరు నామకరణం చేస్తున్నామన్నారు, త్వరలో స్టేడియం ప్రారంభించడానికి సిద్ధం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అదికారులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించాలి





– వీధిబాలలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలి : రత్నప్రసాద్


**ఏలూరు,మేజర్ న్యూస్** : రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాన్యాయ సేవాధికార సంస్థ,డిప్యూటీ కమీషనరు ఆఫ్ లేబరు,చైల్డ్ రైట్స్ అడ్వకేట్ ఫౌండేషన్ (క్రాఫ్) వారు సంయుక్తముగా బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఏలూరు ప్రధాన కూడలిలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు తెలియజేశారు. తదనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనమునందు సంబంధిత అధికారులు, మహిళా పోలీసులు,మహిళలు, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రజలను ఎంత చైతన్యవంతం చేసినా ఎక్కడో ఒకచోట బాల కార్మిక వ్యవస్థ ఉంటుందని,ఇది విచారకరమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పనిలో చేర్పించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పాఠశాలలలో చదువు నేర్పించాలని,బాలలకు అవసరమైన ఆహారం,దుస్తులు, విద్య ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. బాలలకు విద్య నేర్పినప్పుడే వారి భవిష్యత్తు అర్థవంతంగా ఉంటుందని సూచించారు. బాలలకు పలక బలపం పట్టుకునే వయసులో పనిముట్లు అందించరాదని వారికి చిన్ననాటి నుండి విద్యతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకుని అవకాశం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కమీషనరు ఆఫ్ లేబరు ఏ.రాణి,డిప్యూటీ కమీషనరు ఆఫ్ లేబరు పి.శ్రీనివాసరావు,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.కృష్ణమూర్తి, అసిస్టెంటు కమీషనరు ఆఫ్ లేబరు జి.నాగేశ్వరరావు, మహిళా పోలీసుస్టేషను యస్ఐ శ్రీమతి క్రాంతిప్రియ,చైల్డ్ అడ్వకేటు ఫౌండేషన్ కో–ఆర్డినేటరు రవి,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడీ లో చేర్పించాలి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు జి కొత్తపల్లి సెక్టార్ కొమ్మర 2 లో అంగన్వాడి పిలుస్తుంది రా" కార్యక్రమం నిర్వహించారు.వేసవి సెలవుల తర్వాత ప్రారంభమయ్యే కొత్త విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించడమే దీని ముఖ్య ఉద్దేశం అని సూపర్వైజర్ లక్ష్మీరాజ్యం తెలిపారు. అలాగే నారాయణపురం పంచాయతీ గోపాలపురం అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ కె మణి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది రా"ఆమె మాట్లాడుతూ చదువులతో ఆట పాటలతో స్పోకెన్ ఇంగ్లీష్ పిల్లలకు అందించడంలో శ్రద్ధ తీసుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ క్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పాల్గొన్నారు.

## కోడూరు రహదారి నిర్మాణ టెండర్లకు రాజకీయ గ్రహణం ?



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్** : ముదినేపల్లి మండలం కోడూరు ఆర్ అండ్ బి రహదారి నిర్మాణ టెండర్ల ప్రక్రియకు రాజకీయ గ్రహణం సంతరించుకుంది. ఈ రహదారి పూర్తిస్థాయిలో నిర్మాణానికి టెండర్లు ప్రక్రియను సంబంధిత శాఖ శ్రీకారం చుట్టగా ఆదిలోనే హంసపాదు ఎదురయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ రహదారి చెంతన ఉన్న పచ్చని పంట పొలాలు , చేపలు , రొయ్యల చెరువులుగా మారడంతో భారీ వాహనాల రాకపోకలతో తారురోడ్డు పూర్తిస్థాయిలో దెబ్బతింది. వర్షాలు పడితే పెద్ద చెరువును తలపిస్తోంది. విద్యార్థులు,వృద్ధులు,మహిళలు గ్రామం నుండి బయటికి వెళ్లాలంటే సుమారు 3 కి.మి దూరం ద్విచక్ర , త్రిచక్ర వాహనాలు రాకపోకలు జరిగే పరిస్థితి లేదు. ఈ రహదారి నిర్మాణంపై స్థానిక పెద్దలు నదు బిగించాల్సి ఉండగా వారు ఉదాసీనంగా చోద్యం చూడడం ఈ ప్రాంత ప్రజలు పలు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. టెండర్లకు పిలుస్తున్నా కానీ వెనుదిరిగి పోతున్నారని ఆర్ అండ్ బి ఏఇ వివరించారు.

## మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్** : మొగల్తూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ పరిధిలోని తూర్పుతాళ్లు సెక్టార్ పసలదీవి గ్రామంలో విద్యార్థులు, తల్లి దండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రీ స్కూల్ సిలబస్ పై తల్లితండ్రులకు అవగాహనా కల్పించారు.అంగన్వాడీ చదువు సమగ్రభివృద్ధికి నెలవు,ఆటపాటల విద్యపిల్లలసమగ్రభివృద్ధికి తోడ్పాడుతుందని, అంగన్వాడీలో లభించే సదుపాయులు కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

## జూలై 5 జాతీయ లోక్ అదాలత్



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) గురువారం షేక్ జియావుద్దీన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ అమరావతి , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏలూరు వారి ఆదేశలమేరకు జులై 5 వ తేదీన పాలకొల్లు కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది అని చెప్పినారు. ఈ అదాలత్ లో కక్షిదారులు రాజి యోగ్యమైన అన్ని సివిల్, క్రిమినల్ కేసులు రాజి చేసుకోవచ్చునని చెప్పినారు. అంతేకాక లోకాదాలత్‌లో కేసులు రాజి చేసుకోవడం వల్ల డబ్బు, సమయం ఆదావుతుందని, కక్షి దారులు అప్పటికే కట్టిన కోర్టు ఫీజు వెనక్కు వస్తుందని, రాజి మార్గమే, రాజమర్గమని,ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేగాక ప్రతిరోజు పాలకొల్లు కోర్టుల్లో ప్రి లోక్ అదాలత్ సిట్టింగులు నిర్వహించడం జరుగుతుందని కక్షి దారులు సదరు సిట్టింగ్ లలో తమ కేసులు రాజి చేసుకోయచ్చు అని తెలిపారు.

## విమాన ప్రమాద ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ దిగ్భ్రాంతి



**ఏలూరు, మేజర్ న్యూస్** : అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన జరగటం దురదృష్టకరమని, హృదయ విదారక ఘటనగా ఎంపీ అభివర్ణించారు. ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ఎంపీ వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ ఒక ప్రకటనలో తెలిపారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన కేంద్ర ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

## హెడ్ వాటర్ పనులు పరిశీలించిన కమిషనర్



**నరసాపురం, మేజర్ న్యూస్:** మునిసిపల్ కమీషనరు ఎం.అంజయ్య పురపాలక సంఘం ఆధీనంలో గల హెడ్ వాటర్ వర్కును, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును గురువారం తనకి చేశారు. మంచినీటి సరఫరాలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా పరిశుభ్రమైన మంచినీటిని అందించుటకై తగిన ఏర్పాట్లు కోసం మునిసిపల్ ఇంజనీర్లతో కలసి హెడ్ వాటర్ వర్కును కమీషనర్ సందర్శించారు. మంచినీటి సరఫరాకు కావలసిన ఆలమ్ నిల్వలను, క్లోరిన్ గ్యాస్ సిలిండర్లను తనికీ చేసి వాటర్ వర్కునందు రికార్డులను తనికీ చేశారు. హెడ్ వాటర్ వర్క్సు నందుగల కుళాయి చెఱువు నీటిమట్టాన్ని పరిశీలించి వేసవిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా చేయడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రవీణ్ చంద్ర , అసిస్టెంటు ఇంజనీరు కిషోర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వదుర్గేశ్వరి అమ్మవారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక 17వ వార్డు, విశ్వదుర్గేశ్వరి అమ్మవారి ఆలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ , ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్,తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల మల్లికార్జున రావు (బాబ్జి) హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో దువ్వ శ్రీనివాస్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పద్మనాభుని మురళీమోహన్, వాడపల్లి సుబ్బరాజు, రామగాని సత్యనారాయణ, వర్తనపల్లి కాశీ, పొలూరి వెంకటేశ్వరరావు, అడబాల నారాయణమూర్తి, నీలపాల దినేష్ కుమార్ యాదవ్, ఎరుబండి సతీష్, రౌతు సోమరాజు, చాపల రమేష్, బేతిరెడ్డి వెంకట ఉదయ భాస్కర్ రెడ్డి,పాల గణేష్, గొట్టాపు దుర్గారావు, బోజంకి శ్రీనివాస్, శనపతి త్రిమూర్తులు, షేక్ మస్తాన్,సలాది శ్రీనివాస్,షేక్‌మీరాబి, కూటమి నాయకులతో పాటుఅంగన్వాడి సూపర్వైజర్స్, టీచర్లు, మునిసిపల్ కమిషనర్ ఏసుబాబు, తాసిల్దార్ సునీల్,ఇతర అధికారులు, పిల్లలు వారి తల్లిదండ్రులు ,గొర్రెలశ్రీధర్ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడాది పాలనలోనే ఎన్నో విజయాలు



- రహదారుల నిర్మాణంతో రాష్ట్ర అభివృద్ధిలో ముందడుగు
- నెక్కలం గొల్లగూడెంలో ఎంపీ లాడ్స్ తో బిసి కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి వెల్లడి

**ఆగిరిపలి,మేజర్‌న్యూస్** :ఏడాదిపాలనలోనే ఎన్నోవిజయాలు సాధించామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. గురువారం ఆగిరిపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పార్ధసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం లో ఎంపీ లాడ్స్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించే యాదవ కమ్యూనిటీ హాల్ కు, నాబార్డు నిధులు రూ.1.50 కోట్లతో ఈదర నుండి శోభనాపురం రోడ్డు అభివృద్ధి పనులకు మంత్రి కొలుసు పార్ధసారథి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చామన్నారు. నూజివీడు నియోజకవర్గంలో జెడ్పి పరిధిలో రూ.3.55 కోట్ల తో రహదారులు, డ్రైన్ల నిర్మాణాలు చేపట్టామన్నారు.రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.30 కోట్లతో గుంతలు పూడ్చేందుకు ఖర్చుచేశామన్నారు. పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణానికి రూ. 5 కోట్లు కేటాయించామన్నారు. సంక్షేమంలో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. నూజివీడు నియోజవర్గం లో ఏడాది కాలంలో రూ.170 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి పేదల ఆకలి తీర్చిన ఘతన కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేటి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం అమలుచేస్తున్నామన్నారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో భాగంగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నక్కన బోయిన వేణు, నేరుసు సతీష్, ఎం గోపాల్, ఎస్ ఎస్ బాబు, దొండపాటి ఏసు పాదం, ఆరేపల్లి శ్రీనివాసరావు, దొండపాటి చిట్టిబాబు, నలజాల హరిబాబు, మండవ రామకృష్ణ, ఎంపీడీవో పిభార్గవి, తహసిల్దార్ ప్రసాద్,మాజీ జడ్‌పిటిసి కాజా రాంబాబు,మాజీ సర్పంచ్ నరదల సాంబశివరావు, జిఆర్‌కే రంగారావు,కె బాబురావు, కోటగిరి మోహన్ బాబు,పలువురు అధికారులు,స్థానికప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# 21,22 తేదీల్లో సిపిఐ ఏలూరు ఏరియా మహాసభలు




- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

**ఏలూరు,మేజర్ న్యూస్** : సిపిఐ ఏలూరు ఏరియా సమితి సమావేశం బాలిన కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు జరిగినది.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు తమ ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి పోరాడారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ 99 వార్షికోత్సవాలు పూర్తిచేసుకుని వందో వార్షికోత్సవంలో అడుగుపెడుతున్న సందర్భంగా మూడేళ్లకు ఒకసారి నిర్వహించుకునే పార్టీ అంతర్గత మహాసభలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏరియా మహాసభలను ఈ నెల 21,22 తేదీలలో నిర్వహించాలని తీర్మానించింది. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసపుచ్చే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని పట్టించుకోకుండా కార్పొరేట్ల సేవలో తరిస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా రెండవ మహాసభలు జూలై నెల 5,6,7 తేదీలలో చింతలపూడిలో జరుగు తున్నాయని తెలిపారు. ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ ఏరియా మహా సభలు ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా మహాసభల జయప్రదానికి ఈ నెల 18వ తేదీన ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించాలని కోరారు. అనంతరం కార్యదర్శి హేమ శంకర్ ప్రవేశపెట్టిన ఏరియా సమితి కార్యకలాపాలను, ఎకౌంటును కౌన్సిల్ సమావేశం చర్చించి ఆమోదించింది. ఈ సమావేశంలో ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వర ప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, మావూరి విజయ,కొండేటి బేబీ,కొల్లూరి సుధారాణి,ఎంఎ హకీం, భజంత్రీ శ్రీనివాసరావు, పొటేలు పెంటయ్య, నాగం అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## మరొకసారి మానవత్వం

# చాటుకున్న ఎమ్మెల్యే ‘మద్దిపాటి’

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజలను ఆపదలో ఆదుకునే వ్యక్తిగాగోపాలపురంఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మరొకసారి నిలిచారు. ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతున్న ఓ చిన్నారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 10లక్షలు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని మద్దిపాటి వెంకటరాజు ధైర్యం చెప్పారు. మండలంలోని సాయం పాలెం గ్రామానికి చెందిన హరిబాబు,రాజేశ్వరి అనే భార్యాభర్తలకు ఆరేళ్ల పాప,నాలుగేళ్ల బాబు సంతానం ఇటీవల ఇద్దరు పిల్లలు అనారోగ్యం పాలై పాప వారంరోజుల క్రితం చనిపోయింది.



అయితే బాబుని అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాదు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యానికి సుమారు 20 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. బాబు పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చలించిపోయారు. వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 10 లక్షలకు ఎల్ ఓ సి ఇప్పించి హైదరాబాద్ ఆస్పత్రిలోని డాక్టర్లతో మాట్లాడి వెంటనే వైద్య సేవలు అందేటట్లు చేసి ఆ బాబుకు అండగా తానున్నానంటూ ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య ఎదురైనా సరే ఆయన ముందు ఉంటారని మరోసారి రుజువు చేశారు.

## 10 విద్యార్థిని కాగిత శృతికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభ అవార్డు అందజేత



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్** : ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 600కు 590 మార్కులు సాధించిన విద్యార్థిని కాగిత దేవి వీర వెంకట శృతి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభ అవార్డు అందుకుంది. ముదినేపల్లి మండలం కాకరవాడ గ్రామానికి చెందిన కాగిత దేవి వీర వెంకట శృతి ముదినేపల్లి ఇండో సాక్సన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షల్లో అత్యధికంగా 590 మార్కులు సాధించింది. ఈమెకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభ అవార్డును రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి , ఇన్చార్జ్ జిల్లా మంత్రి నాదెండ్ల మనోహర్ , కలెక్టర్ వెట్రీ సెల్వి నుండి నగదు , మెమొంటో , ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ఈమెను పాఠశాల ప్రిన్సిపాల్ మట్టతిల్ సాలీజార్జ్ , కరస్పాండెంట్ మట్టతిల్ జార్జ్ , ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## మధ్యాహ్న బోజనాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్ సాయిబాబా



**టీ.నర్సాపురం,మేజర్ న్యూస్** : పాఠశాలల ప్రారంభం రోజున గురువారం టి.నర్సాపురం జడ్పీ హైస్కూల్ ను టి.నర్సాపురం తహసీల్దార్ సాయిబాబా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న బోజనం పరిశీలించారు. విద్యార్థులతో పాటు భోజనం చేశారు. వెజిటబుల్ బిర్యానీ గుడ్డు రుచులు చూశారు. వంట గది ,డైనింగ్ హాల్ పరిశుభ్రంగా ఉన్నాయంటూ వంట సిబ్బందిని పాఠశాల హెచ్ఎం ను మెచ్చుకున్నారు. వంటలు కూడా హెూటల్ భోజనాల కంటే బాగున్నాయన్నారు. ఎప్పుడు ఇలాగే ఉండాలని వంట సిబ్బందిని కోరారు. హెచ్ఎం లింగస్వామి మాట్లాడుతూ హై స్కూల్ తో పాటు కాలేజీ విద్యార్థులు కలిసి దాదాపుగా 144 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వంట సిబ్బంది మాట్లాడుతూ తమకు జీతాలు పెంచాలని, ఉచిత గ్యాస్ బండలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణ కుటుంబరావు చైతన్య మూర్తి తో పాటు మండల కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ హరిబాబు వీఆర్వో ఫన్నీ వంట సిబ్బంది మంగమ్మ సత్యవతి గోవర్ధన భారతి పాల్గొన్నారు.

## ప్రజల సేవకులు పోలీసులు : ఎస్ఐ జయబాబు



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్** : ప్రజల సేవకులు పోలీసులని టి.నర్సాపురం ఎస్ఐ జయబాబు అన్నారు. గురువారం 9 మంది కానిస్టేబుల్స్ బదిలీ సందర్భంగా స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. బదిలీలైన కానిస్టేబుల్స్ అంతా తమ విధులను సక్రమంగా నిర్వహించారని, తనకు చక్కగా సహకరించారని కొనియాడారు. బదిలీలు తప్పవని, జీవితంలో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రాము మాట్లాడుతూ పోలీసులు అత్యంత కష్టమైన విధులను అత్యంత ఇష్టంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్,కవి మరీదుశ్రీ పోలీసు సోదరులపై కవిత్వం వినిపించారు. ఈ కార్యక్రమంలోబదిలీ అయిన కానిస్టేబుల్స్ రమేష్ ,బాబురావు, సూర్యనారాయణ,రాజు, శేఖర్,నాగ ఆంజనేయులు ,మౌనిక ,దుర్గ హనుమంతులతోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# గుండెపోటుతో హైస్కూల్ హెచ్ఎం సురేష్ కుమార్ మృతి

**- పాఠశాల ప్రారంభం రోజునే విషాద ఘటన : టీచర్లు -విద్యార్థులు దిగ్భ్రాంతి**



**పెదవేగి,మేజర్‌న్యూస్:** పెదవేగి మండలం కూచినపూడిలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడిచర్ల వెంకట సురేష్ కుమార్ (47) గుండెపోటుతో మృతిచెందారు. పాఠశాలల పునః ప్రారంభం రోజైన గురువారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఆయన మధ్యాహ్నం 12గంటల సమయంలో అస్వస్థతకు గురయ్యారని, సహచర ఉపాధ్యాయులు తొలుత పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు.అక్కడనుంచి ఏలూరులో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే సురేష్ కుమార్ మృతి చెందారని వైద్యులు తెలిపారు. సురేష్ కుమార్ భౌతిక కాయాన్ని స్వగ్రామం పెదవేగి మండలం గార్లమడుగులోని స్వగృహానికి తీసుకువెళ్లారు. సురేష్కు తల్లి సుబ్బలక్ష్మి, భార్య శ్రీలక్ష్మి,బిటెక్ చదువుతున్న కుమారుడు ప్రణవ్, పదో తరగతి చదువుతున్న కుమార్తె లిఖిత ఉన్నారు. సురేష్ కుమార్ లింగపాలెం మండలం నుంచి 2021లో కూచినపూడి జడ్పీ హైస్కూల్ హెచ్ఎంగా బదిలీపై వచ్చారు. అప్పట్నుంచి పాఠశాల అభివృద్ధికి తనదైన ముద్ర వేసి, గ్రామస్తుల ప్రశంసలు అందుకున్నారు. గురువారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఆయన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి,పాఠశాల ప్రగతిపై తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారని ఉపాధ్యాయులు విషాదవదనంతో తెలిపారు.

**- కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే ప్రభాకర్**

సురేష్ కుమార్ మృతి ఆ కుటుంబానికి తీరనిలోటని,అతని కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం. విద్యార్థుల ఔన్నత్యానికి చూపిన చొరవ స్ఫూర్తిదాయకమని,ఆయన లేని లోటు ఆ కుటుంబానికి ఎప్పటికీ మాద్చలేనిదని చెప్పారు. అతని తండ్రి సత్యనారాయణకూడా ఉపాధ్యాయునిగా పనిచేసి,సమాజ శ్రేయస్సుకు దోహదపడ్డారని ఎమ్మెల్యే ప్రభాకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విఆర్ఓ బాలాజీకి అరుదైన అవకాశం



**ఢిల్లీ /నరసాపురం,మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో బూత్ లెవెల్ అధికారులు,సూపర్వైజర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు గురువారం నుండి రెండు రోజుల శిక్షణా తరగతులు ఢిల్లీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికలు నిర్వహించే అధికారులు హాజరయ్యారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జయదేవ్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందించే అవకాశం పశ్చిమగోదావరి జిల్లా, నర్సాపురం మండలం, రాజుల లంక బూత్ లెవెల్ అధికారి కటకం శెట్టి వేణుగోపాల్ ( బాలాజీ)కి దక్కింది. దేశవ్యాప్తంగా ఉన్న బూత్ లెవెల్ అధికారుల తరపున పుష్పగుచ్ఛం అందించారు. ఈ అవకాశం పొందిన బాలాజీని నరసాపురం ఆర్డీవో దాసి రాజు, తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, వీఆర్వోల సంఘం ప్రతినిధులు అభినందించారు. బాలాజీ ప్రస్తుతం రాజుల లంక, సార్వ గ్రామాల వీఆర్వో గా పనిచేస్తున్నారు.

## పామాయిల్, పొగాకుకు

# గిట్టుబాటు ధరకు కృషి చేయండి



**- ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌ను కోరిన రైతులు**

**ఏలూరు/జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** పామాయిల్, వర్జీనియా పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేయాలని నవభారత్ పామాయిల్ గ్రోయిర్స్ అసోసియేషన్, వర్జీనియా పొగాకు రైతులు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ ను గురువారం ఏలూరుఎంపీ క్యాంపు కార్యాలయంలో కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ యాదవ్ తో రైతులు మాట్లాడుతూ పామాయిల్ పై పది శాతం సుంకాన్ని యధావిధిగా ఉంచాలన్నారు. పామాయిల్ టన్ను ధర రూ.20 వేలు గిట్టుబాటు ధర కల్పించేలా కృషి చేయాలని కోరారు. ఇప్పటికే పామాయిల్ దిగుమతి సుంకంతో రైతులు నష్టేట మునిగే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ధరకు,పెట్టుబడికి చాలావ్యత్యాసంఉందని అన్నారు. పెట్టుబడులు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోయాయని వివరించారు. పామాయిల్ వర్జీనియా పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ముసుముందు రైతులపరిస్థితి దారుణంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చాట్రాతి ప్రసాద్, ఉండవల్లి సోమ సుందరం, సుంకవల్లి సాయి కృష్ణ, పైడిమర్ల కోటిరెడ్డి, సోమిరెడ్డి, జగదీష్, పామ్ ఆయిల్ పొగాకు రైతులు పాల్గొన్నారు.

## పూలపల్లిలో నాలుగు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభం



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** మండలంలో పూలపల్లి గ్రామం నందు నాలుగు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను కూటమి నాయకులు ప్రారంభించారు. మంత్రి రామానాయుడు ఆదేశాలతో విద్యుత్ శాఖ వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్లను పాలకొల్లు మండల టిడిపి అధ్యక్షుడు కోడి విజయభాస్కర్ లైట్ల స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహ సెంటర్లో కేక్ కోసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మంత్రి రామానాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని,ఇటువంటి ఎమ్మెల్యే దొరకడం ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాముల రజిని, అందె కోటి వీరభద్రం, నెక్కంటి ఆదినారాయణ, జనసేన లత, మల్ల సాంబ, నెక్కంటి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.140 కోట్లు నిధులు తెచ్చిన ఘనత మంత్రి 'నిమ్మల'దే





**యలమంచిలి, మేజర్ న్యూస్:** ఒక సామాన్య ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లి అనతి కాలంలోనే రాష్ట్ర జలవనుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఎదిగి మొదటి ఆరు నెలల కాలంలోనే పాలకొల్లు నియోజకవర్గానికి రూ 140 కోట్లు నిధులను తీసుకొచ్చిన ఘనత మంత్రి డాక్టర్‌నిమ్మల రామానాయుడు దేనని టిడిపి నేత రుద్రరాజు సత్యనారాయణ రాజు (వైజాగ్ రాజు) అన్నారు. మొదటిసారి ఒక సామాన్య ఎమ్మెల్యేగా రూ.600 కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేశారన్నారు. ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా మండలంలోని చించినాడ గ్రామంలో వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు టిడిపి మండల అధ్యక్షులు మామిడి చెట్టి పెద్దిరాజు అధ్యక్షత వహించారు. సభలో ఆర్ఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోనే పాలకొల్లు నియోజకవర్గంను ఒక రోల్డ్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు మంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఆయన మంత్రిగా ఉన్న ఈ నియోజకవర్గంలో పుట్టడం ప్రజల అదృష్టం అని,తమ అధినేత చంద్రబాబుబాబు కు అతి ఇష్టమైన కీలకమైన రాష్ట్ర జనవనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా అందుకే ఎంపిక చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర టిడిపి నాయకులు బోనం వెంకట సత్యనారాయణ (నాని), మాజీ ఎంపీపీ బొప్పన కిషోర్ మాట్లాడుతూపార్టీ పటిష్టతను గురించి పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి చేస్తున్న అభివృద్ధిని గురించి వివరించారు. ప్రమాణ స్వీకారం చేసి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పేరిచర్ల లక్ష్మి, గ్రామ మహిళా అధ్యక్షురాలు మల్లుల పద్మ, మల్లుల చిట్టియ్య, నీటి సంఘం డైరెక్టర్లు పేరిచర్ల ప్రసాదరాజు,గాయత్రి హత్య కళ, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి : సిఐటియు



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల వేతన బకాయిలు, 18 నెలల పిఎఫ్ మరియు ఈఎస్ఐ సంక్షేమ బకాయిలు తక్షణం చెల్లించాలని కోరుతూ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వో ఆఫీసు, సిహెచ్సి ఆస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశు భ్రత మరియు స్వచ్ఛత కాపాడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కార్మికులకు వేతనములు సక్రమంగా చెల్లించకుండా కాంట్రాక్టర్ బకాయి పెట్టడం అమానుషమన్నారు. ఆరోగ్య కేంద్రం సక్రమంగా నడవాలంటే తక్షణం కాంట్రాక్టర్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులు సిహెచ్‌సి ఆస్పత్రి సూపరింటెండెంట్ జె.విజయలక్ష్మి కి,తాసిల్దార్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ టి.రమకు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు, ఎస్ కె బాదుషా, కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపథంలోకి బంగారు కుటుంబాలు





**– నితిన్ కనస్ట్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ**

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి అమ్మవారు గూడెం గ్రామంలో గురువారం నితిన్ కనస్ట్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ బంగారు కుటుంబ కలుసుకున్నారు. ఈ సందర్భంగా నితిన్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 కార్యక్రమంలో భాగంగా నూజివీడు లోని 22 బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా ఉంటూ ఆకుటుంబాలను అభివృద్ధిపథంలోకి తీసుకువస్తాననినితిన్ కృష్ణ కాంశ్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ చెప్పారు. ఆగిరిపల్లిలో గురువారం విస్తృతంగా తిరిగి తాను దత్తత తీసుకునే 22 కుటుంబాలను కలుసుకుని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు,కుటుంబంలో పిల్లలు, విద్య అభ్యసించే పిల్లల వివరాలను నితిన్ కృష్ణ అడిగి తెలుసుకున్నారు. సదరు కుటుంబాలు ఎదుర్కుంటున్నసమస్యలు,వారినిపేదరికంనుండిబయటకు తీసుకువచ్చేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి ఆయా కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఏ వృత్తిపరమైన నైపుణ్యం ఉన్నది తెలుసుకుని, అందుకు అనుగుణంగా తాను చేయూత ఇస్తానన్నారు. సమాజం నుండి పేదరికాన్ని పారద్రోలేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేసిన పి4 కార్యక్రమం ఎంతో గొప్పదన్నారు. పి4 కార్యక్రమంలో తాను పాలుపంచుకుని బంగారు కుటుంబాలను అభివృద్ధిపథంలో నిలిపేందుకు మార్గదర్శకునిగా ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దత్తత తీసుకున్న బంగారు కుటుంబాలను అభివృద్ధిపథంలో నిలిపేందుకు తాను శాయశక్తులా కృషిచేస్తానని నితిన్ కృష్ణ తెలియజేసారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాల పెద్దలతో సంప్రతించారు. సదరు కుటుంబాలలో విద్యనభ్యసించే పిల్లలకు వారికి అభిరుచి కలిగిన కోర్స్ లలో విద్య అందిస్తామని, విద్య అనంతరం ఆ కోర్స్ లో నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించి, నితిన్ కృష్ణ కన్స్ట్రక్షన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కూడాకల్పించి, వారికి బంగారు భవిష్యత్తు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో భార్గవి, గ్రామ సర్పంచ్ చౌటుపల్లిలక్ష్మీవిక్రమ్‌బాబుతదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ వరి పంటకు బీమా చేయించుకోవాలి



**పెనుగొండ, మేజర్‌న్యూస్** :పెనుగొండ మండలం వడలి గ్రామం రైతు సేవా కేంద్రం వద్ద వడలి, మునమర్రు, వెంకట్రామ పురం గ్రామ రైతులకు వికసిత కృషి సంకల్ప అభయాన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయరాయి వ్యవసాయ పరిశోధన స్థానంకు చెందిన డాక్టర్ పివి రమణ రావు మాట్లాడుతూ వరి పంట యాజమాన్య పద్ధతుల గురించి, ప్రస్తుత నారుమడి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం ,వరిలో సస్యరక్షణ పద్ధతుల గురించి, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరంగా తెలియజేశారు. ఉండి ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ బిందు ప్రవీణ మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగులో మెళుకువలు, సస్యరక్షణ పద్ధతులు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెదవేగి ఆయిల్ పామ్ రీసెర్చ్ స్టేషన్ డాక్టర్ ఎంవి ప్రసాద్ ,మండల వ్యవసాయ అధికారిని పి.స్పందన,ఇన్సూరెన్స్ ఏజెంట్ శ్రీరామకృష్ణ ,వెటర్నరీ డాక్టర్ భాను తేజ, గ్రామ పెద్దలు, రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భోజనం పరిశీలిస్తున్న తహసిల్దార్ ప్రమద్వర



**చింతలపూడి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుంది అని మండల తహసిల్దార్ డి.ప్రమద్వర అన్నారు. గురువారం పాఠశాలలు ప్రారంభం అయిన సందర్భంగా చింతలపూడిలో ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథక అమలు తీరును తహసిల్దార్ ప్రమద్వర పరిశీలించారు . ఈ సందర్భంగా మెనూ ని పరిశీలించి,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థలో సమూల మార్పులు చేస్తుంది అని ,విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షేక్ షకీలా,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 30న భీమవరంలో జరిగే షర్మిల పర్యటన విజయవంతం చేయండి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్** : ఈనెల 30న జరిగే షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కొరగింజల హరికరణ్ కోరారు. గురువారం పాలకొల్లు గాంధీభవనం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతపాటి హరికుమార్ రాజు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జరిగే వైఎస్ షర్మిల రెడ్డి పశ్చిమగోదావరి జిల్లా పర్యటన జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై,రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న సమస్యలను వైయస్ షర్మిలకు వివరించడం జరుగుతుందన్నారు. భీమవరంలో జరిగే కార్యకర్తల సమావేశానికి షర్మిల హాజరవుతారని అనంతరం చించినాడ బ్రిడ్జి మీదుగా తూర్పుగోదావరి జిల్లాలోకి షర్మిల ప్రవేశిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ కి గొప్ప ఘన చరిత్ర ఉందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ప్రతిచోట పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడ్ల శివాజీ, డాక్టర్ వై. నామగిరి, కొలుకులూరి అర్జున్ రావు, షేక్ మహబూబ్ జానీ, బొలిశెట్టి భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణకు ఢిల్లీ వెళ్ళిన విమల



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా టీం ద్వారా పాలకొల్లు మండలం నుండి ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ కి పాలకొల్లు మండలం నుండి ఎం ఎస్ కె.చల్లా విమల వెళ్లడం జరిగింది. ఈ ఎలక్షన్ ట్రైనింగ్‌కి వెళ్లడం తనకెంతో ఆనందంగా ఉందని అధికారులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి





**ఇరగవరం,మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందరు సద్వినియోగించుకోవాలని తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినసన్న బియ్యం మధ్యాహ్నం భోజనం కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి విజయాలను సాధించాలని అన్నారు. విద్యార్థుల విద్య, వైద్య ఆరోగ్యం,పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గుర్తించలన్నారు. విద్యార్థుల సంక్షేమానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.

మహిళలకు అందిస్తున్న వివిధ పథకాలును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన వసతులను పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన విప్ నాయకర్



**మొగల్తూరు,మేజర్ న్యూస్** : 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి కుటమి ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుంది. దీనిలో భాగంగా గురువారం ప్రభుత్వ విప్ నాయకర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మొగల్తూరు లోని పెనుమత్స రంగరాజ జడ్పీ ఉన్నత పాఠశాలలో పథకాన్ని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ మండలంలోని 62 ప్రాథమిక ,4 ప్రాథమిక ఉన్నత, 10 జడ్పీ ఉన్నత పాఠశాలు వారి విద్యార్థులకు 8800 కేజీల బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, విద్యార్థి మిత్ర పథకంలో 4516 కిట్లను పాఠశాలలకు పంపిణీ చేసామన్నారు .మధ్యాహ్న భోజన పథకంలో 216 కేజీల రాగి జావా, 200 కిలోల బెల్లాన్ని సరఫరా చేసామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పుష్పరాజ్యం,యు సామ్యూల్ జాన్, తాసిల్దార్ కే రాజకిషోర్ ఈఓఆర్డి మేడిది నవీన్ కిరణ్, ప్రధానోపాధ్యాయులు వర్తమాన రవిశంకర్ సర్కార్, నాయకులు గుబ్బల నాగరాజు, నిప్పులేటి తారక రామారావు,బాలాజీ,లాక్కు బాబీ,బోళ్ల చంటి,ముక్కు గిరి, కొప్పడ నాగరాజు,వాటాల దుర్గరాజు , దేసినీది శ్రీనివాస్ .మంది రాజేష్ ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయులు సిబ్బంది జనసేన టిడిపి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి





ఆసుపత్రిలో రోధిస్తున్న తండ్రి సుబ్రహ్మణ్యం

**– మట్టి తరలించే వాహనం – ప్రాణాన్ని బలితీసుకుందా ?**

**భీమవరం,మేజర్‌న్యూస్** : వీరవాసరం మండలం తలతాడితిప్ప వద్ద గురువారం ఉదయం దారుణ ఘటన జరిగింది.గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు పూర్ణ గణేష్ (17) అక్కడికక్కడే మృతిచెందాడు. గణేష్ తోకలపూడి గ్రామానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. ఉదయం సుమారు 8గంటల సమయంలో రహదారిపక్కన ఉన్నపొలాల్లో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.తన కొడుకు మరణవార్త వినితండ్రి సుబ్రహ్మణ్యం కన్నీరుమున్నీరుగా విలపించాడు.బంధువుల ఆరోపణల ప్రకారం, గణేష్‌ను మట్టి తరలించే వాహనం ఢీకొని చనిపోయాడని, అనంతరం మృతదేహాన్ని పొలాల్లోకి విసిరేసినట్లుగా భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మంగళవారం మట్టి అక్రమ రవాణా పై సూర్య దినపత్రికలోకథనాన్ని ప్రచురించాం,అయినప్పటికీ అధికార యంత్రాంగం మట్టి అక్రమ రవాణాపై చర్యలు తీసుకోకపోవడం వలనే నిండు ప్రాణం బలైపోయింది అన్న ఆరోపణలు గ్రామంలో వెలువెత్తుతున్నాయి.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాంధ్ర తరగతులు





**పెంటపాడు,మేజర్ న్యూస్** : పెంటపాడు ప్రభుత్వ కళాశాల యందు నేడు యోగాంధ్ర లో భాగంగా యోగ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆరో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, యోగా గురువు కరిబండి రామకృష్ణ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు యోగాసనాలు వేయించారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు కే చంద్రశేఖర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ చిన్నారులందరకు యోగా వల్ల జరిగే లాభాలు, శరీర ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు, అనారోగ్యాలను దరిచేరనీయకుండా చేసే ప్రయత్నాలు తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ఈ యోగాసనాలు అనారోగ్యాలను దరిచేరనీయకుండా ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం వారు ప్రతి సంవత్సరం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు కళాశాల సిబ్బంది యోగా గురువు కరిబండి రామకృష్ణను సత్కరించారు.

## పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన 'గన్ని'



**భీమడోలు,మేజర్‌న్యూస్** : ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు భీమడోలులోని నెంబర్ వన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని గురువారం ప్రారంభించారు. సన్న బియ్యంతో భోజనం తయారీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులకు వడ్డన చేశారు.
వారితో సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. రుచి,శుచి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, భాస్కర్ కుమార్ మండలంలోని విద్యా ప్రగతి గురించి వారికి వివరించారు.

# ఏడాది కాలంలో అభివృద్ధి అద్వితీయం



**– కూటమి నాయకుల విజయోత్సవ సంబరాలు**



**కైకలూరు,మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలు కైకలూరు తాలూకా సెంటర్లో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహ రావు ఆధ్వర్యంలో గురువారం ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కూటమి నాయకులు కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరమల్లు నరసింహారావు మాట్లాడుతూ ఈ ఏడాది పాలనలో పెన్షన్లు పెంపు, అన్న క్యాంటీన్, మెగా డిఎస్సి, దీపం పథకం అమలు చేసిన ప్రభుత్వం.. సూపర్ సిక్స్ హామీలన్నీ ఓడి ఓడిగా అమలవుతున్నాయని నేడు అమ్మఒడి రేపు ఉచిత బస్ పథకం కూడా ప్రారంభం అవుతుందని ప్రజలకు వివరించారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రోత్సాహంతో పవన్ కళ్యాణ్ చెలిమితో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గతానికి భిన్నంగా ఎన్నడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు.

# 14న వెంకన్న ట్యాంక్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఏలూరు 1 వ పట్టణం లో గల వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి కొత్తగూడెం ఫీడరు,11కెవి చాటపర్రు రోడ్ ఫీడర్ల లో లైన్ షిఫ్టింగ్ నిమిత్తం ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయములో వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధి లో గల ఏడుకాలువల సెంటర్, కొత్తగూడెం, మోటేపల్లివారి వీధి, మేకవారి వీధి, కబేళ ఏరియా, తూర్పు వీధి శివాలయం ఏరియా, సాయిబాబా గుడి ఏరియా,ప్రేమాలయంరోడ్,పెదమాలపల్లి,తూర్పువీధి, గంగా నమ్మగుడి ఏరియా, ఫిల్ హౌస్ పేట,చాటపర్రు రోడ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## తమిళనాడు డీసీపీగా ఏలూరు జిల్లా వాసి ప్రవీణ్ గౌతమ్



**కామవరపుకోట,మేజర్‌న్యూస్** : కామవరపుకోటకు చెందిన మాజీ రవాణ శాఖ అధికారి,ప్రస్తుత చింతలపూడి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ కంభం విజయరాజు తనయుడు ప్రవీణ్ గౌతమ్ డీసీపీగా ఎంపికయ్యారు.

తమిళనాడులో ఏఎస్పీగా పనిచేస్తూ డీసీపీగా ప్రమోషన్ పొందారని ఆయన తండ్రి విజయరాజు మీడియాకు తెలిపారు.ఏలూరు జిల్లాకు చెందిన గౌతమ్ డీసీపీగా పదోన్నతి పొందడం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# అమ్మ చేతి అక్షర అభ్యాసం బిడ్డ భవిష్యత్తుకు పునాది



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** కాపవరం సచివాలయం నందు అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన మనబడి పిలుస్తుంది కార్యక్రమంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోలాటి రాధ. ఉప సర్పంచ్ అంగర వీరభద్ర కుమార్. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కోలాట రాధ మాట్లాడుతూ అమ్మ చేత అక్షరాభ్యాసం చేయడం తమ బిడ్డ భవిష్యత్తుకు పునాది వంటిదని అన్నారు. గుడాల హరిబాబు మాట్లాడుతూ ప్రతి బిడ్డకి నాలుగు సంవత్సరాలు వయసు వచ్చిన వెంటనే అంగనవాడి సెంటర్లో చేర్పించుటవలన వారికి పోషకాహారం అందించుట.అక్షరాలు. ఆటలు. పాటలు అంగన్వాడీ కార్యకర్త నేర్పడం జరుగుతుందని ఇటువంటి సదుపాయాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం యోగా ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. సెక్రటరీ శ్రీనివాసరావు. హెడ్మాస్టర్ దాస్ కుమార్. ఎంఎల్‌హెచ్‌పి యువ తేజ.ఏఎన్ఎం సుజ్ఞానమని.ఎం ఎస్ కె శశిరేఖ. అంగన్వాడీ కార్యకర్తలు మసేనమ్మ. పద్మావతి. సుబ్బలక్ష్మి. భవాని.లలిత కుమారి.ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# అభివృద్ధి - సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**- ఎంపి మహేష్ ,అప్కాబ్ ఛైర్మన్ గన్ని , ఎమ్మెల్యే ధర్మరాజు**




**భీమడోలు,మేజర్‌న్యూస్ :** కూటమి సర్కారు సుపరిపాలన ప్రారంభమై నేటికి ఏడాది అని, అభివృద్ధి, సంక్షేమానికి దక్కింది గ్యారెంటీ అంటూ ఏపీ అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, స్థానిక ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు హర్షంవ్యక్తంచేసారు..కూటమిప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా భీమడోలు గ్రామంలో కూటమి నాయకులు సుపరిపాలనకు ఏడాది ప్రత్యేక కార్యక్రమం పేరిట సంబరాలు చేసారు. కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీ పుట్టా, ఎమ్మెల్యే ధర్మరాజు, అప్కాబ్ ఛైర్మన్ గన్ని కూటమి శ్రేణులు,స్థానిక ప్రజల భాగస్వామ్యంతో భీమడోలు సంతమార్కెట్ సెంటర్ నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో తొలుతఅంబేద్కర్,ఎన్టీఆర్, వంగవీటి రంగా మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. పలు చోట్ల మహిళలు హారతులు పట్టారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయంలో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే ధర్మరాజుతో కలిసి అప్కాబ్ ఛైర్మన్ గన్ని పాలాభిషేకం చేసారు. సుపారిపాలనకు గుర్తుగా భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచారు. మొక్కలు నాటారు. ఈమేరకు నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే ధర్మరాజు, అప్కాబ్ ఛైర్మన్ గన్ని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని నాడు వైసీపీ విధ్వంసక పాలన నుంచి నేడు సుపరిపాలనకు తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో జనసేన,టీడీపీ మండలఅధ్యక్షులు ప్రత్తి మదన్,కరణం పెద్దిరాజు, పట్నాల వెంకటేష్ బాబు, పుల్లయ్యానాయుడు,బీజేపీ నాయకులు ప్రవీణ్ పటేల్, మూర్తి, తహసీల్దార్ రమాదేవి,ఎంపీడీఓ పద్మావతిదేవి, పంచాయతీ కార్యదర్శి తనూజ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు స్టూడెంట్స్ థీమ్‌తో పెద్దఎత్తున యోగాభ్యాసన

**- 14న ఏలూరులో సామూహిక యోగ ప్రదర్శనలు**

**- ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ,జేసి**





**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో ఇంతవరకు 8 లక్షల 26 వేల 951 మంది ప్రజలు నమోదయ్యారని ఇది ఎంతో శుభపరిణామమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం ఈనెల 13, 14వ తేదీలలో జిల్లా స్థాయిలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 8. 30 లక్షల మంది ప్రజలను భాగస్వాములను చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించగా, ఇంతవరకు 8 లక్షల 26 వేల 951 మంది నమోదయ్యారని, మిగిలిన లక్ష్యాన్ని శుక్రవారంలోగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈనెల 13వ తేదీ, 14 తేదీలలో ఏలూరులో పెద్దఎత్తున యోగాభ్యాసన అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈనెల 13వ తేదీ శుక్రవారం ఏలూరులో ని సర్. సి.ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాలలో గ్రౌండ్స్‌లో యోగాంధ్ర' కార్యక్రమాల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ,ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 6.30 ని.లకు యోగాభ్యాసన కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ నెల 14వ తేదీన జిల్లా స్థాయిలో యోగ అవగాహన కార్యక్రమంనిర్వహించాలన్నారు. సమావేశం లో జాయింట్‌కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ కె.భీమేశ్వరరావు, ఆర్డీఓఅచ్యుత్ అంబరీష్, డిఆర్డిఏపీడీ విజయరాజు, ఏలూరు నగరపాలకసంస్థ కమీషనర్ భానుప్రతాప్, సిపిఒ వాసుదేవరావు,డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఆయుష్ డిడి లక్ష్మీ సుభద్ర,ఆర్ఐవో యోహాన్,సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్,ప్రభృతులు పాల్గొన్నారు.

**- సి.ఆర్.రెడ్డి కళాశాల గ్రౌండ్స్ ని పరిశీలించిన కలెక్టర్ -**

ఈనెల 13వ తేదీన జిల్లా స్థాయిలో స్టూడెంట్ థీమ్‌తో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్న సర్.సి.ఆర్.రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌ని గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాహనాల పార్కింగ్‌ను సర్.సి.ఆర్.రెడ్డిలా కళాశాల, పబ్లిక్ స్కూల్ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేయాలని, ట్రాఫిక్ నకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డిఎస్పీ శ్రావణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలలోనే మానవీయ విలువలతో కూడిన విద్యా బోధన



**- సామూహిక అక్షరాభ్యాసం ప్రారంభించిన ఎమ్మెల్యే పులవర్తి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** చిన్ననాటి నుంచే మానవీయ విలువలతో కూడిన విద్యా బోధన అంగన్‌వాడీలలో అందిస్తున్నారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామా ంజనేయులు (అంజిబాబు) అన్నారు.

39వ వార్డు దుర్గాపురంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది. సామూహిక అక్షర భాస్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామాంజనేయులు,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో ప్రవేశాల కల్పనకు ఐదేళ్లు పూర్తి చేసుకున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే లక్ష్యంతో మన అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. బడులతోపాటు సమాంతరంగా అంగన్వాడీల్లో పిల్లలను కొత్తగా చేర్చుకుని వారికి సామూహిక అక్షరాభ్యాసాలనుచేయిస్తున్నామని అన్నారు.

ఐసిడిఎస్ పీడీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు మన అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని,సామూహిక అక్షరాభ్యాసాల కార్యక్రమాలను అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని 18 సెంటర్లోని అంగన్వాడీ కార్యకర్తలకు భోజనం వండేందుకు ఇండక్షన్ స్టవ్, కుక్కు వేర్ సామాగ్రిని అందించామన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్లచంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ,లక్ష్మి కాంతం,సరళ, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ,ఇందుకూరి రామలింగరాజు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభించిన మంత్రిపార్ధసారధి



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యావ్యవస్థను గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం సంస్కరణలకు శ్రీకారం చుట్టిందనిరాష్ట్ర గృహ నిర్మాణ, సమచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. గురువారం ఆగిరిపల్లి మండలం ఈదర హైస్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం రోజే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిమిత్ర పేరుతో 9 రకాల వస్తువులతో కిట్లు పంపిణీకి విద్యాశాఖ ఏర్పాట్లు చేసిందన్నారు.అదేవిధంగా సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. దీనిమూలంగా జిల్లాలో 1768 ప్రభుత్వ పాఠశాలల్లోచదువుచున్న 1,17,598 మంది, 132 వసతి గృహాల్లోని 19,993 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంద న్నారు. జిల్లాలో విద్యార్థులకు సరఫరాచేసేందుకు 6,73,00 పాఠ్యపుస్తకాలు, 7,62,338 వ్రాత పుస్తకాలు తదితరాలను ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు.

# కూటమి వచ్చిన తర్వాత వీధి కొ బెల్ట్ షాప్

**- వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చినిమిల్లి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి వీధికొ బెల్ట్ షాప్ ఇచ్చిందని భీమవరం వైసిపి నియోజకవర్గం సమన్వయ కర్తచినిమిల్లి వెంకటరాయుడు విమర్శించారు. వైసిపి అధినాయకత్వం వెంకట్ రాయుడును సమన్వయకర్తగా నియమించిన సందర్భంగా ఆయన నివాసంలో గురువారం వైసిపి నాయకులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా వైసిపి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటరాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాన్ని గాలికి వదిలేసిందని అయితే బెల్ట్ షాపులు క్లబ్బులు పేకాటలు పెద్ద ఎత్తున పెరిగిపోయింది అన్నారు. వైసిపి సీనియర్ నాయకులు వేంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ వెంకట్రాయుడను సమన్వయకర్తగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన కు అన్ని విధాల సహకరిస్తామన్నారు. వైసిపి సీనియర్ నాయకులు కోడే యుగంధర్ మాట్లాడుతూ క్రమశిక్షణ సీనియర్ నాయకులు వెంకట్ రాయుడు అని ఆయన అడుగుజాడల్లో కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, సీనియర్ నాయకులు కామన నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు గాది రాజు రామరాజు, ఏ ఎస్ రాజు, కోడే విజయలక్ష్మి, పాలవల్లి మంగ, కట్టా రవి, సందీప్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి చేయూత

**- రూ.10 లక్షల చెక్కు అందజేసిన మంత్రి పార్ధసారధి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గం మీర్జాపురం గ్రామానికి చెందిన రామకృష్ణ ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మృతి చెందగా వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల చెక్కు గురువారం రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌరుషమందుల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అందజేసారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు